@netifocusnews @focustv
http://epaper.netifocusnews.com
www.netifocusnews.com
TS-18-0006625

FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || హైదరాబాద్ || ఆదివారం 22, డిసెంబర్ 2024 || పేజీలు: 04



## డ్రగ్స్ ఫ్రీ తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం

- పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఝాన్సీరెడ్డి
- నెక్లెస్ రోడ్డు జలవిహార్ వద్ద 2కే రన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఝాన్సీరెడ్డి


హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)–డిసెంబర్ 21:

నెక్లెస్ రోడ్డు జలవిహార్ దగ్గర నిర్వహించిన డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ 2కే రన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. డ్రగ్స్ మానవ జీవితాలను ఎలా నాశనం చేస్తున్నాయో వివరించారు. యువత మాదక ద్రవ్యాల నుంచి దూరంగా ఉండాలని, అవి వ్యక్తిగత జీవితానికే కాకుండా సమాజానికి కూడా పెనుముప్పుగా మారతాయని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని సూచించారు. డ్రగ్స్ సరఫరా చేయించే ముఠాలు, అక్రమ వ్యాపారులకు వ్యతిరేకంగా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. పోలీస్ శాఖ, ఎక్సైజ్ శాఖ సహా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని





పిలుపునిచ్చారు. డ్రగ్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం సమాజంలోని ప్రతి పౌరుని బాధ్యత అని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువకులు, నిర్వాహకులు, ప్రముఖులు, తదితరులు, పాల్గొన్నారు.



## అది ఓ యాక్సిడెంట్.. ఎవరి తప్పులేదు!

- నా వ్యక్తిత్వ హననం చేస్తున్నారు
- సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన చాలా దురదృష్టకరం
- అంతా మంచి జరగాలనుకున్నా, అనుకోని ప్రమాదం జరిగింది
- ఆ కుటుంబానికి నా ప్రగాఢ సంతాపం
- ఈ విషయంలో నేను చాలా చాలా బాధపడుతున్నా: అల్లు అర్జున్

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)–డిసెంబర్ 21:


అల్లు అర్జున్ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. అసలు ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ముఖ్య కారణం తన వ్యక్తిత్వ హననం అని చెప్పుకొచ్చారు. తాను ఎవరిని బ్లేమ్ చేయడం లేదు అని అంటూనే తన గురించి చాలా తప్పుడు ప్రచారం, అనవసరమైన ఆరోపణలు మిగతా 2లో..

# మానవత్వం లేదా?

- హీరో ఇంటికి క్యూ కట్టిన సినీ ప్రముఖులు.. బాధిత కుటుంబాన్ని పరామర్శించలేదేం!
- హీరో, నిర్మాత.. ఎవరూ పిల్లాడి దగ్గరకు పోలేదు
- పోలీసులు రావద్దని చెప్పినా థియేటర్‌కు హీరో
- అభిమానులు తోసుకొచ్చారు.. బాడీ గార్డ్స్ నెట్టారు
- తొక్కిసలాటలో మహిళ మృతి.. కోమాలో బాలుడు
- అయినా థియేటర్ నుంచి వెళ్లేందుకు హీరో ససేమిరా అన్నారు..
- అరెస్టు చేస్తామని హెచ్చరించి డీసీపీ పంపించారు
- మానవత్వం లేని ఇలాంటి వాళ్లను అరెస్టు చేస్తే.. ప్రభుత్వాన్ని బద్నాం చేసే యత్నం
- పదేళ్లు మంత్రిగా పనిచేసిన వ్యక్తి సోషల్ మీడియాలో అడ్డగోలుగా పోస్టులు పెట్టారు
- ప్రాణాలు పోయినా ఏం అనొద్దనడం న్యాయమా?
- సినిమాలు తీసుకోండి.. వ్యాపారం చేసుకోండి..
- ప్రాణాలు పోతే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు
- సినీ పరిశ్రమకు ముఖ్యమంత్రి రేవంత్ హెచ్చరిక

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)–డిసెంబరు 21:

"ఒక్కపూట జైలుకు వెళ్లి వచ్చిన హీరో ఇంటికి సినీ ప్రముఖులంతా క్యూ కట్టారు. ఆయనకు ప్రమాదం జరిగిందా? ఏమైనా జబ్బు పడ్డారా? హీరోను పరామర్శించేందుకు క్యూ కట్టిన సినీ ప్రముఖుల్లో ఒక్కరైనా బాధిత కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదు!? సినిమా చూడటానికి వెళ్లిన కుటుంబంలో మహిళ చనిపోతే 11వ రోజు వరకు హీరో, నిర్మాత ఎవరూ వారిని పరామర్శించలేదు. కనీసం ఆస్పత్రిలో ఉన్న ఆ పిల్లాడి దగ్గరకు పోలేదు. ఇది ఏ రకమైన మానవత్వం!?" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలదీశారు. కనీసం వారిని పరామర్శించాలన్న మానవత్వం కూడా సినిమా పరిశ్రమకు లేదా!? అని ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలు పోయే సంఘటనలు జరుగుతాయంటే సినీ పరిశ్రమకు ప్రత్యేక రాయితీలు కల్పించబోమని హెచ్చరించారు. ప్రజలను ఇబ్బంది పెట్టే వారిని తమ సర్కారు వదిలిపెట్టబోదని తేల్చి చెప్పారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో అసలు ఏం జరిగిందో ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని ఎంఐఎం నేత అక్బరుద్దీన్ కోరారు. దాంతో, సీఎం రేవంత్ మిగతా 2లో..



> తొక్కిసలాటలో రేవతి చనిపోయారు. ఆమె కుమారుడికి ఆక్సిజన్ అందక బ్రెయిన్ డ్యామేజ్ అయింది. అంత తొక్కిసలాటలో కూడా ఆ తల్లి కొడుకు చేయి విడిచిపెట్టలేదు. కొడుకు చేయి పట్టుకుని ఆ తల్లి చనిపోయింది. హీరోను అక్కడి నుంచి వెళ్లిపోవాలని పోలీసులు చెప్పారు. అయినా, వినలేదు. సినిమా మొత్తం అయిపోయిన తర్వాతే వెళ్తానన్నారు. దీంతో డీసీపీ వెళ్లి ఇక్కడి నుంచి కదలకపోతే అరెస్టు చేస్తామని హెచ్చరించి హీరోను పంపించారు.
> – సీఎం రేవంత్

> "ఒక్కపూట జైలుకు వెళ్లి వచ్చిన హీరో ఇంటికి సినీ ప్రముఖులంతా క్యూ కట్టారు. ఆయనకు ప్రమాదం జరిగిందా? ఏమైనా జబ్బు పడ్డారా? హీరోను పరామర్శించేందుకు క్యూ కట్టిన సినీ ప్రముఖుల్లో ఒక్కరైనా బాధిత కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదు!?

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

- చిన్నారులకు క్రిస్మస్ కానుకలు పంపిణీ
- సర్వమతాలకు సమానమైన సంపూర్ణ రక్షణ కల్పించడం ప్రజా ప్రభుత్వ విధానం
- ఎల్బీ స్టేడియంలో క్రిస్మస్ వేడుకలకు హాజరైన సీఎం

2





## ఒక్కో రైతుకి రూ.17,500 బాకీ

- రైతు బంధుకు రాం.. రాం చెప్పే కుట్ర
- వంద శాతం రుణమాఫీ జరిగినట్టు నిరూపిస్తే.. రాజకీయ సన్యాసం తీసుకుంటా.
- మార్పు.. మార్పు అని.. పేర్లు మార్చుడు తప్పితే ఏం ఉద్దరించారు?
- అదానీ కోసం కొడంగల్ రైతులను జైల్లో పెట్టారు
- 100 రోజుల్లోనే హామీలు అమలు చేస్తామని చెప్పి.. మాట తప్పారు
- రైతు బంధును కాపీ కొట్టి పీఎం కిసాన్ పథకం పెట్టారు
- వాళ్లు గౌరవిస్తే, మేమూ గౌరవిస్తాం
- రాష్ట్రంలో 95 శాతం చిన్న.. సన్నకారు రైతులే
- అసెంబ్లీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)–డిసెంబర్ 21:

రైతు భరోసాపైన అసెంబ్లీలో జరిగిన స్వల్పకాలిక చర్చలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈరోజు సభలో ప్రభుత్వం చేసిన ప్రకటనపైన పలు ప్రశ్నలు లెవనెత్తారు. ఈ ప్రభుత్వం చర్చ సందర్భంగా రైతు భరోసా విషయంలో కోతల విధించేందుకు పీఎం కిసాన్ విధివిధానాల గురించి ప్రస్తావించారా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పండించిన పంటలకే రైతు భరోసా అంటూ కోతలు విధించే ప్రయత్నం చేస్తుందన్నారు. సాగు చేసే భూములకు మాత్రమే రైతుబంధు మిగతా 2లో..



## కాళేశ్వరం కాదు.. కూలేశ్వరం

- కాంగ్రెస్ మేనిఫెస్టో భగవద్గీత.. బైబిల్, ఖురాన్ లకు సమానం
- మనందరం బస్సులో నల్గొండ జిల్లాకు వెళ్దాం.. జిల్లా అంతా తిరుగుదాం..
- ఒక్క కొత్త ఎకరా ఆయకట్టు ఇచ్చినట్టు చూపిస్తే, నేను రాజీనామా చేస్తా
- బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇవ్వలేదు
- ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా రేవతి కుటుంబానికి రూ.25 లక్షల ఆర్థిక సాయం: మంత్రి కోమటి రెడ్డి

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)–డిసెంబర్ 21:

కరెంట్ సమస్యపై అసెంబ్లీలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో తాను ఒక సబ్ స్టేషన్ వెళ్లి లాగ్ బుక్ చేశానని గుర్తు మిగతా 2లో..



## రుణమాఫీ కాదు.. వడ్డీ మాఫీ

- రైతులకు సంకెళ్లు వేసిన చరిత్ర బిఆర్ఎస్‌ది
- కౌలు రైతులకు, చిన్న, సన్నకారు రైతులకు పట్టా అందలేదు
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

వివరాలు 02లో..

## గన్‌మెన్లు లేకుండా లగచర్లకు వచ్చే దమ్ముందా ?

### సబ్జెక్ట్ లేనోడికి వదురుడు ఎక్కువ.. చేతగానోడికి ఏతులెక్కువ

- రేవంత్ కుటుంబానికి చట్టం చుట్టం అయిందా?
- బీఆర్ఎస్ చేసిన అప్పు రూ.4.17లక్షల కోట్లే
- రాష్ట్ర అప్పులపై త్వరలోనే మరో ప్రజెంటేషన్ ఇస్తా
- మరి నీ తమ్ముడిని ఎందుకు అరెస్టు చేయలేదు
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు హరీశ్‌రావు

నేటి ఫోకస్ న్యూస్
ఆదివారం 22, డిసెంబర్ 2024

# మానవత్వం లేదా?

(మొదటి పేజీ తరువాయి..)

రెడ్డి స్పందిస్తూ.. ఈ ఘటనపై విపక్షాలు, సినీ ఇండస్ట్రీ వ్యవహరించిన తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఈనెల 4న పుష్ప-2 సినిమా విడుదలవుతుందని, ఆ రోజు చిత్ర యూనిట్ సభ్యులు, హీరో, హీరోయిన్ వస్తున్నారని, బందోబస్తు కావాలంటూ ఈనెల 2న సంధ్య థియేటర్ యాజమాన్యం చిక్కడపల్లి పోలీసు స్టేషన్లో దరఖాస్తు పెట్టుకుంది. దాంతో, ఆ థియేటర్ పరిసరాల్లో పది వరకు సినిమా హాళ్లు, రెస్టారెంట్లు ఉన్నాయని, ఎంట్రీ, ఎగ్జిట్ ఒక్కటేనని, సెలబ్రిటీలు వస్తే జనాన్ని అదుపు చేయడం కష్టమని, బందోబస్తు ఇవ్వడం కుదరదని మూడో తేదీనే చిక్కడపల్లి పోలీసులు రాతపూర్వకంగా జవాబిచ్చారు. దరఖాస్తును తిరస్కరిస్తున్నట్లు అందులో చెప్పారు. పోలీసులు అనుమతి ఇవ్వకపోయినా పుష్ప సినిమా హీరో థియేటర్‌కు వెళ్లారు.

కేవలం సినిమా చూసి వెళ్లిపోతే అభ్యంతరం ఉండేది కాదు. కానీ, ఆర్టీసీ క్రాస్ రోడ్ నుంచే కారు రూఫ్ టాప్ ఓపెన్ చేసి రోడ్ షో చేసుకుంటూ వెళ్లారు. దీంతో, పక్కన ఉన్న అన్ని థియేటర్ల నుంచి అభిమానులు ఒక్కసారిగా థియేటర్ వైపు వచ్చారు. హీరో కారు థియేటర్ లోపలికి పంపేందుకు గేట్లు తెరిచారు. దాంతో ఆయన్ను చూసేందుకు అభిమానులంతా ఒక్కసారిగా లోపలికి తోసుకుంటూ వచ్చారు. వారిని నిలువరించేందుకు హీరో ప్రైవేటు సెక్యూరిటీ, బాడీ గార్డ్స్ గట్టిగా వెనక్కు నెట్టారు. అది తొక్కిసలాటకు దారి తీసింది. ఈ క్రమంలో జరిగిన తొక్కిసలాటలో రేవతి చనిపోయారు. ఆమె కుమారుడికి ఆక్సిజన్ అందక బ్రెయిన్ డ్యామేజ్ అయింది. కోమాలోకి వెళ్లాడు. అంత తొక్కిసలాటలో కూడా ఆ తల్లి కొడుకు చేయి విడిచిపెట్టలేదు. కొడుకు చేయి పట్టుకుని ఆ తల్లి చనిపోయింది. హీరో థియేటర్ లోపల ఉండడంతో అక్కడ కూడా తొక్కిసలాట జరిగింది. ఈ విషయాన్ని సంధ్య థియేటర్ యాజమాన్యానికి చెప్పి, హీరోను అక్కడి నుంచి వెళ్లిపోవాలని పోలీసులు చెప్పారు. అయినా, వారు వినలేదు.

సరికదా బాడీ గార్డ్‌లు పోలీసులను నిలువరించారు. పరిస్థితి చేజారే ప్రమాదం ఉందని గుర్తించి ఏసీపీ రంగంలోకి దిగారు. శాంతి భద్రతలు చేయి దాటే ప్రమాదం ఉందని, ఇప్పటికే ఒకరు చనిపోయారని, మరొకరు ఆస్పత్రి పాలయ్యారని హీరోకు ఏసీపీ వివరించారు. తక్షణమే థియేటర్ నుంచి వెళ్లిపోవాలని సూచించారు. అయినా.. సినిమా మొత్తం అయిపోయిన తర్వాతే వెళ్తానని అంటూ బయటకు వెళ్లడానికి హీరో ఒప్పుకోలేదని సిటీ కమిషనర్ చెప్పారు. దీంతో డీసీపీ వెళ్లి ఇక్కడి నుంచి కదలకపోతే అరెస్టు చేస్తామని హెచ్చరించి హీరోను కారు ఎక్కించారు. థియేటర్ నుంచి వెళ్లేటప్పుడు కూడా కార్ రూఫ్ టాప్ ఓపెన్ చేసి రోడ్ షో చేస్తూ వెళ్లారు" అని వివరించారు. ఈ నేపథ్యంలోనే హీరోపై, యాజమాన్యంపై పోలీసులు కేసు పెట్టారని, తర్వాత హీరో ఇంటికి వెళ్లినప్పుడు కూడా దురుసుగా ప్రవర్తించాడని, బాధ్యతారహితంగా సమాధానాలు ఇచ్చాడని, అందుకే పోలీసులు వారి విధి నిర్వహించారని వివరించారు.

## కేటీఆర్‌ది పైశాచికత్వం

ఒకరి మృతికి కారణమైన వారిని పోలీసు స్టేషన్‌కు తీసుకెళితే.. కొన్ని రాజకీయ పార్టీలు పైశాచికత్వం ప్రదర్శించాయని మాజీ మంత్రి కేటీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "రేవతి భర్త చిరుద్యోగి. నెలకు రూ.30 వేలే జీతం. అయినా.. తన కొడుకు ఆ హీరో అభిమాని అని తనయుడి కోసం ఒక్కో టికెట్ రూ.3 వేల చొప్పున రూ.12 వేలు పెట్టి కొన్నారు. హీరోపై అభిమానంతో అంత డబ్బు వెచ్చించారు. థియేటర్‌లో ఒక తల్లి చనిపోతే ఆ కుటుంబాన్ని, ఆ పిల్లవాడిని హీరో పరామర్శించలేదు. అలాంటి మానవత్వం లేని వాళ్లను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్తే పదేళ్లు మంత్రులుగా పని చేసిన వాళ్లు కూడా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. తప్పు పట్టి ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూశారు. సోషల్ మీడియాలోనూ, యూట్యూబ్ చానెల్స్‌లోనూ ఎంతో నీచమైన భాష వాడారు" అని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమాలు చేశామని చెప్పుకొనే వాళ్లు, పదేళ్లు మంత్రిగా పనిజేసిన వ్యక్తులు సోషల్ మీడియాలో అడ్డగోలుగా పోస్టులు పెట్టారని పరోక్షంగా కేటీఆర్‌ను ఉద్దేశించి ధ్వజమెత్తారు. ఉద్యమ సమయంలో సినిమా షూటింగులు ఆపి.. వీళ్లంతా దాడులు చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఈరోజు ఆ హీరో వాళ్లకు భగవత్స్వరూపుడు అయ్యాడని ఎద్దేవా చేశారు.

హీరోను ఒక్కరోజు అరెస్టు చేయగానే హైకోర్టులో స్పెషల్ పిటిషన్, లంచ్ మోషన్ వేశారని, బెయిల్‌పై వచ్చేలా చేశారని వ్యాఖ్యానించారు. సినిమా పరిశ్రమను ప్రోత్సహించాలని భావించి తమ ప్రభుత్వం ప్రత్యేక షోలకు అనుమతి ఇచ్చిందని, ప్రాణాలు బలి తీసుకున్నా వాళ్లను ఏమీ అనొద్దు అంటే ఇదేం న్యాయమని సీఎం ప్రశ్నించారు. ఫిల్మ్ స్టార్స్, సూపర్ స్టార్స్, పొలిటికల్ స్టార్స్ హత్యలు చేసినా వాళ్లను విచారించవద్దని మీరు చట్టం చేస్తే తాము అమలు చేస్తామని ఎద్దేవా చేశారు. సంధ్య థియేటర్ ఘటనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా కారణమైన వారిపై బరాబర్ కేసులు పెట్టి విచారించాల్సిందేనని స్పష్టం చేశారు. తన తమ్ముడికే కేసుల నుంచి మినహాయింపు ఉండబోదన్నారు. "సినీ ప్రముఖులకు ఒక విషయం స్పష్టంగా చెబుతున్నా. అమానవీయ ఘటనలను ఈ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదు. సినిమాలు తీసుకోండి. వ్యాపారం చేసుకోండి. డబ్బులు సంపాదించుకోండి. ప్రభుత్వం నుంచి రాయితీలు, ప్రోత్సాహకాలు తీసుకోండి. షూటింగులకు సంబంధించి ప్రత్యేక అనుమతులు కూడా తీసుకోండి. ప్రజల ప్రాణాలు పోతుంటే మాత్రం మా ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. నేను కుర్చీలో ఉన్నంత వరకూ ఇలాంటి ఘటనలను ఉపేక్షించను. ప్రాణాలు పోయే ఘటనలు జరిగితే ప్రత్యేక మినహాయింపులు ఉండవు. తెలంగాణ ప్రజల ప్రాణాలు కాపాడడమే నా బాధ్యత. ప్రజలకు ఇబ్బంది కలిగించే ఎవరినీ ఈ ప్రభుత్వం వదిలి పెట్టదు" అని సీఎం రేవంత్ తేల్చి చెప్పారు. ఆ పిల్లాడి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు.

రూ.25 లక్షల ఆర్థికసాయం ప్రకటించిన సర్కారు

సంధ్య థియేటర్ ఘటనలో చనిపోయిన రేవతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.25 లక్షలు అందించనున్నట్లు సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శాసనసభలో ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇక నుంచి సినిమా విడుదలకు ముందు రోజు ఎటువంటి బెనిఫిట్ షోలు ఉండబోవని తేల్చి చెప్పారు. టికెట్ల రేట్లు పెంచేందుకు కూడా అనుమతి ఇవ్వబోమన్నారు. బాలుడి కుటుంబానికి పరిహారం ఇస్తామన్న హామీని కూడా అల్లు అర్జున్ నిలబెట్టుకోలేదన్నారు. శ్రీతేజ్ వైద్య చికిత్స కోసం అయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

హైదరాబాద్,



(నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 21:

తెలంగాణలో సర్వమతాలకు సమానమైన సంపూర్ణ రక్షణ కల్పించడం ప్రజా ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. సర్వమత సమానత్వంలో ఎవరైనా ఇతర మతాలను కించపరిచే చర్యలకు పాల్పడితే ప్రభుత్వం సహించదని స్పష్టం చేశారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి కేక్‌ను కట్ చేసి, అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నిన్ను నువ్వు ప్రేమించినట్టుగానే పొరుగువారిని కూడా ప్రేమించమని క్రీస్తు ప్రబోధనల్లో సమస్త అంశాలు సంక్షిప్తమై ఉన్నాయని అన్నారు. విద్య, వైద్యం విషయంలో క్రిస్టియన్ మిషనరీలు ప్రభుత్వాలతో పోటీ పడి నిరుపేదలకు సేవలు అందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని అభినందించారు. సమాజ నిర్మాణంలో ఆదర్శవంతులుగా, విద్యార్థినీ విద్యార్థులను ఒక బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దడంలో ఆదర్శంగా నిలబడ్డారని అన్నారు. క్రిస్మస్ పండుగ జరుపుకునే డిసెంబర్ నెలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, తెలంగాణ ప్రకటన వెలువడిన నెల అని గుర్తుచేశారు. ఈ పండుగను ప్రభుత్వం అధికారికంగా రాష్ట్రమంతా నిర్వహిస్తోందని గుర్తుచేశారు. దళిత క్రిస్టియన్ల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం, పొంగులేటి, ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, హైదరాబాద్ రెసిడెంట్ %ఽ% ప్రిసైడింగ్ బిషప్ ఎం.ఏ. డానియల్, ఎవాంజలిస్ట్ డాక్టర్ ఎన్ జయపాల్, కల్వరి టెంపుల్ పాస్టర్ డాక్టర్ సతీష్, బిషప్ రూబెన్ మార్క్ పాటు క్రిస్టియన్ పెద్దలు పాల్గొన్నారు.

# ఒక్కో రైతుకి రూ.17,500 బాకీ

(మొదటి పేజీ తరువాయి..)

ఇస్తామని చెప్పడం వల్ల అనేక మంది రైతులు రైతు భరోసాని కోల్పోతారని అవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అనేక చోట్ల మూడు పంటలు కూడా పండిస్తారు.. మరి మూడుసార్లు రైతుబంధు ఇస్తారో లేదో ప్రభుత్వం చెప్పాలని కోరారు. సంవత్సరానికి ఒకే పంటగా ఉండే పత్తి పంటకు రెండు సార్లు ఇస్తారా..ఇవ్వరా.. అనేది చెప్పాలన్నారు. పామాయిల్ లాంటి వాణిజ్య పంటలతోపాటు. జామ, మామిడి వంటి ఉద్యాన వన పంటలకు రైతు భరోసా ఉంటుందా లేదో స్పష్టం చేయాలన్నారు. రైతు భరోసాపైన ఈరోజు సభలో ప్రభుత్వ నిర్ణయం చెప్పకుంటే చర్చ పెట్టి ఏం లాభం అన్నారు. రైతు భరోసా కోసం బడ్జెట్లో కేటాయించింది కేవలం. రూ.15,075 కోట్లు.. 70 లక్షల మంది రైతన్నలకు 1.53 కోట్ల ఎకరాల చొప్పున ప్రతి సీజన్లో 15000 ఇవ్వాలి అంటే రూ.23 వేల కోట్లు అవసరమని కానీ 15 వేల కోట్లు మాత్రమే బడ్జెట్లో కేటాయించారన్నారు. అంటే రాష్ట్ర ప్రభుత్వం కోతలకు సిద్ధపడిన తర్వాతనే ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది అనేది సుస్పష్టంమన్నారు. రైతుబంధు నెత్త కొట్టే ప్రయత్నం చేస్తున్నారు అందుకే టైం పాస్ చేస్తున్నారు. ఆరోజు హామీలు ఇచ్చినప్పుడు అందరికీ అన్ని అని చెప్పి ఇప్పుడు కొందరికి కొన్ని అని చెప్తున్నారు. ఇప్పుడు కోతల పేరుతో కొత్త కథలు చెబుతున్నరన్నారు. రాష్ట్రంలో ఈరోజు పాన్ కార్డులు ఉన్నవాళ్లు కోటి యాభై లక్షల మంది ఉన్నారని, వారందరికీ రైతుబంధు కట్ చేస్తారా అని ప్రశ్నించారు. పోయిన యాసంగి రూ. 2500.. నిన్న వానాకాలం రూ. 7500.. ఇప్పుడు యాసంగి రూ. 7500.. ఇలా మెత్తంగా ఒక్కో రైతుకు కాంగ్రెస్ ఎకరానికి రూ. 17,500 బాకీ పడ్డదన్నారు. ఈ విషయాన్ని రైతులందరూ గుర్తుంచుకోవాలన్నారు. రెండు విడతల రైతు భరోసాతోపాటు, ఒక విడత 5000 వేలే ఇచ్చి ఎగ్గొట్టిన 2500 కలిపితే.. రూ.17500 మేర సుమారు రూ. 26,775 కోట్ల రూపాయలు రైతన్నలకు బాకీ పడింది. ఈ మెత్తం రైతన్నలకు ఇచ్చేదాకా మా పార్టీ వదిలపెట్టదన్నారు. 11 సీజన్లు.. 73 వేల కోట్లు.. రైతు ఖాతాల్లో నేరుగా సొమ్ము ఇచ్చామని తెలిపారు. మా ప్రభుత్వం తెచ్చిన రైతుబందు దేశ వ్యాప్తంగా అనేక ప్రసంశలు అందుకున్నదన్నారు. ఒడిషా..బెంగాల్..సహా అనేక రాష్ట్రాలు రైతుబంధును ఆదర్శంగా తీసుకొని నగదు బదిలీ పథకాలను ప్రవేశ పెట్టాయని తెలిపారు. గతంలో రైతుబంధు పొందిన రైతన్నల్లో 98% బడుగు బలహీన చిన్న సన్నకారు వర్గాల రైతులే ఉన్నారని తెలిపారు. మహబూబ్నగర్ లాంటి జిల్లాలో 20-30 ఎకరాల భూమి ఉన్న రైతు కూడా వలస కూలీలుగా వెళ్లే పరిస్థితి ఉండెదన్నారు. అందుకే రైతులకు రైతుబంధు ఆర్థిక సహాయం చేసినప్పుడు మేము ఎకరాలు అనే పరిమితులు ఏమి పెట్టలేదు.

47 శాతం మంది ప్రజలకు వ్యవసాయ రంగమే ఉపాధి ఇస్తుందని గుర్తుంచుకోవలన్నారు. రైతన్నల బతుకుదెరువు బాగుండాలంటే.. పరిశ్రమలకు ఇచ్చినట్టే రైతుకు రాయితీలు.. ఇన్ పుట్ సబ్సిడీలు ఇచ్చి తీరాలని, పరిశ్రమలకు రాయితీల మాదిరే%ఠా% రైతన్నల పంటకు కూడా ప్రొత్సాహకాలివ్వాలన్నారు. విత్తనం వేసిన నాటి నుంచి..పంట అమ్మేదాక రైతుకు ఎన్ని గండాలు..ఎన్ని కష్టాలుంటాయని, అందుకే ఏలాంటి పరిమితులు లేకుండా రైతు బందు ఇచ్చినమన్నారు. పండించిన ప్రతి పంటకు మద్దతు ధరకు అదనంగా 500 బోనస్ ఇస్తామని మ్యానిపెస్టోలో చెప్పారు. కాంగ్రెస్ మ్యానిపెస్టోలో చెప్పినట్టు ప్రతి పంటకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో మార్పు అని ఊదరగొట్టింది కానీ చివరికి రైతుబంధును పేరు మార్చి రైతుబంధును రైతు భరోసాగా పేరు మార్చింది. ఇదేనా మీరు తేస్తామన్న మార్పు అని కెటిఆర్ ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే తొలి క్యాబినెట్ మీటింగ్ లోనే హామీలకు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ఏమైంది.. మరీ 12 నెలలైనా తొలి క్యాబినెట్ జరగలేదా.. లేక రాహుల్ అనుమతి రాలేదా అన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతు బతుకుకు భరోసా లేదు రైతు భూమికి భరోసా అంతకన్నా లేదన్నారు. పొలంలో ఉండాల్సిన రైతులు జైళ్లలో ఉండాల్సి వస్తుందని, రైతన్న చేతికి సంకెళ్లు వేస్తున్నారన్నారు.

డిసెంబర్ 9 తేదీన.. ఏకకాలంలో 2 లక్షల మాఫీ అన్నారు,రేపే బ్యాంకులకు ఉరికురికి లోన్ తెచ్చుకోండని చెప్పారని, ఒక ఏడాది కడుపు, నోరు కట్టుకుంటే 40వేల కోట్లు కష్టంకాదన్నారు. మాఫీ చేయడం..ఈజీ అన్నారు. మొన్న జూన్ కేబినెట్ నిర్ణయాల్లో 31 వేల కోట్లు మాఫీ.. 47 లక్షల మందికి లబ్ధి అని ప్రకటించారు. నిన్న బడ్జెట్‌లో రూ.26వేల కోట్లు కేటాయించారు. తీరా..ఆఖరికి తేలిందని, 17,934 కోట్లు రూపాయలు.. 22 లక్షల 37వేల 848 మంది రైతులకే రుణమాఫీ అని చెప్పారు. తమకు రుణమాఫీ ఎందుకు కాలేదో అర్థంకాక.. లక్షలాది మంది రైతులు ఆందోళనలో ఉంటే.. కాంగ్రెస్ సంబరాలు చేసుకుంటుందన్నారు. రైతు భరోసాను ఎత్తగొట్టి రైతు రుణమాఫీ పేరిట చేసిన డ్రామా ఫెయిలైపోయిందన్నారు. ఏన్నికల ప్రచారంలో అందరికీ అన్నీ అన్నారు. ఇప్పుడు కొందరికే కొన్ని అని ఎందుకు కొంగజపం చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి తమ ఎమ్మెల్యేలకు సరైన ట్రైనింగ్ ఇవ్వాలి ముఖ్యమంత్రి 100% రుణమాఫీ అంటున్నారు.. ఎమ్మెల్యే 70 శాతం అంటున్నారు బయట రైతన్నలు మాత్రం 20% కూడా కాలేదు అంటున్నారు. లఘుచర్లలో రైతన్నలను జైలులో పెట్టినట్లుగా, అదానీ కోసము అన్నద్దమ్ముల కోసమో, అల్లుడి కంపెనీల కోసమో, బావమరిది అమృతం కోసం కాకుండా రైతన్నలకిచ్చిన హామీల అమలు కోసం పనిచేయాలని సిఎం కు విజ్ఞప్తి చేస్తున్నానని కెటిఅర్ అన్నారు. ఈరోజు 24 గంటల పాటు రాష్ట్రంలోని రైతన్నలకు విద్యుత్ సరఫరా చేస్తున్నట్టు లాగ్ బుక్కుల్లో చూపిస్తే మా పార్టీ శాసనసభ్యులమంతా రాజీనామా చేస్తాం. మా ప్రభుత్వం గతంలో 19 1/2 గంటల పాటు నిరంతర విద్యుత్తు ఇచ్చిందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన శ్వేతపత్రంలోనే పేర్కొన్నారు నల్గొండ జిల్లా పైన జరిగిన అభివృద్ధి పైన ప్రత్యేకంగా చర్చ పెడతామన్న మాకేం ఇబ్బంది లేదు.. మేము సిద్ధంగా ఉన్నాను. రాష్ట్రంలో అందరికంటే ఎక్కువగా వరి ధాన్యం పండించిన నల్గొండ జిల్లాను వ్యవసాయ రంగం తీర్చిదిద్దాము. మా మెడ మీద కేంద్ర ప్రభుత్వం కత్తిపెట్టినా.. 30 వేల కోట్ల రూపాయలను వదులుకున్నాము కానీ వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టలేదు. కోమటి రెడ్డికి దమ్ముంటే ఏ నల్లోగొండ గ్రామానికైనా పోదాం.. నీళ్లు ఇచ్చింది ఏవరో చెప్పాలి అని అన్నారు.

# కాళేశ్వరం కాదు.. కూలేశ్వరం

(మొదటి పేజీ తరువాయి..)

చేశారు. 10గంటలు మాత్రమే కరెంట్ వస్తుందని సబ్ స్టేషన్ సిబ్బంది చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో 24గంటల కరెంట్ ఇవ్వలేదని చెప్పారు. 24గంటల కరెంటు ఇచ్చామని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పిన మాటలు ఉపసంహరించుకోవాలని కోరారు. బీఆర్ ఎస్ పాలనలో నల్గొండ జిల్లా తీవ్రంగా నష్టపోయిందన్నారు. నాగార్జున సాగర్, శ్రీశైలం, శ్రీరామ్ సాగర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందని గుర్తుచేశారు. దళితుడిని సీఎం చేస్తానని చెప్పి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మోసం చేసి పదేళ్లు పాలించారన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు ఏం మాట్లాడుతున్నారని నిలదీశారు. నాగార్జున సాగర్ కేసీఆర్ కట్టారా.. వాళ్ల నాన్న కట్టిండా అని ప్రశ్నించారు. నల్గొండకు నీళ్లు ఎవరు ఇచ్చారో అడుగుదాం హరీష్‌రావు, కేటీఆర్ చర్చకు రావాలని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సవాల్ విసిరారు. నల్గొండ జిల్లాలో కాళేశ్వరం నీళ్లు ఒక్క ఎకరానికి ఇచ్చినట్లు నిరూపించినా తాను రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. దివంగత ముఖ్యమంత్రి రామారావు పుణ్యాన ఏ ఎం ఆర్ బి వచ్చిందని గుర్తుచేశారు. బావ బామ్మర్ది హరీష్‌రావు, కేటీఆర్ కలిసి నల్గొండ ప్రజలను చంపేస్తారా.. చంపేయండి అని మంత్రి కోమటిరెడ్డి మండిపడ్డారు.

# గన్ మెన్లు లేకుండా లగచర్లకు వచ్చే దమ్ముందా?

హైదరాబాద్,
(నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 21:

సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ అసెంబ్లీలో చేసిన ప్రసంగంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు హరీశ్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి ప్రసంగం తీరు.. మైకులో రంకెలు వేసి, గజ్జెల లాగేసుకుని.. పోతురాజు తీరుగా పడేల్ పడేల్‌మని ఆయనది ఆయనే కొట్టుకుని పారిపోయినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ఎల్పీలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. అబద్ధాలను అడ్డుకునేటోడు లేడు.. ఆపటోడు లేడని విమర్శించారు. పదేండ్ల పాట తప్ప కొత్తగా చెప్పింది లేదు.. చేసింది అంతకన్నా లేదని అన్నారు. సబ్జెక్ట్ లేనోడికి వదురుడు ఎక్కువ.. చేతగానోడికి ఏతులెక్కువ అని సెటైర్ వేశారు. ముఖ్యమంత్రిగా నీకు మైక్ దొరకడమే రేవంత్ రెడ్డికి ఉన్న అనుకూలత అని హరీశ్‌రావు అన్నారు. అదే మైక్ తమకు ఇవ్వద్దని ముఖ్యమంత్రే స్పీకర్‌కు చెప్పాడని తెలిపారు. ఇప్పటికే చాలా అబద్ధాలు చెప్పా.. బీఆర్ఎస్‌కు మైక్ ఇస్తే.. నా అబద్ధాలను బయటపెడతారంటూ.. మైక్ ఇవ్వద్దని పరోక్షంగా స్పీకర్‌కు చెప్పి బయటకు పారిపోయాడని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డికి తెలిసింది గోరంత అని అన్నారు. ఆయన చెప్పేదంతా అబద్ధాలే అని పేర్కొన్నారు. అబద్ధాల పునాదుల మీద అధికారంలోకి వచ్చి.. ఇవాళ అసెంబ్లీలో కూడా అబద్ధాలతోనే పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. మూసీ కాలుష్యం కంటే.. ముఖ్యమంత్రి నోటి కాలుష్యం ఎక్కువైందని అన్నారు. ఇవాళ జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఒక్కటన్నా నిజం చెప్పావా అని రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఏడాది పాలనలో రేవంత్ రెడ్డి గొంతు చించుకోవడం తప్ప చేసిందేమీ లేదని హరీశ్‌రావు విమర్శించారు. అబద్ధాలు చెప్పడంలో గిన్నిస్ రికార్డును రేవంత్ రెడ్డి బద్ధలగొడుతున్నారని అన్నారు. రేవంత్ అబద్ధాల నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని ఆ దేవుడే కాపాడాలేమో అని వ్యాఖ్యానించారు.అందుకే గొంతు పెంచుకుని.. బిగ్గరగా మాట్లాడి.. నేనున్నానే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గొంతు పెంచినా.. అరిచినా.. గీపెట్టినా.. అల్లరి చేసినా.. రెండు గంటలు మాట్లాడినా తెలంగాణ ప్రజలు నిన్ను నమ్మరని స్పష్టం చేశారుఒక్క స్కూల్ అయినా కట్టారా అని ఇష్టమొచ్చినట్లు ఇవాళ ముఖ్యమంత్రి మాట్లాడారని హరీశ్‌రావు అన్నారు. ఏ నియోజకవర్గానికి పోదాం.. కట్టిన గిరిజన గురుకులాలు చూపిస్తాం.. మన ఊరి మన బడి పాఠశాలలు చూపిస్తాం.. ఇవాళ రాష్ట్రంలో ఎంత అభివృద్ధి జరిగిందో.. ఏ నియోజకవర్గానికి వెళ్లినా చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

ఫార్మా సిటీకి విలువైన భూములు సేకరించి.. అగ్గువకే మేం భూములు కేటాయించామని రేవంత్ రెడ్డి అంటున్నారని ప్రస్తావించారు. దీనిపై రేవంత్ రెడ్డికి సవాలు విసిరారు. ఫార్మా సిటీలో ఏ ఒక్క కంపెనీకి అయినా.. ఒక్క ఎకరమైనా కేటాయించామా అని ప్రశ్నించారు రుణమాఫీ చేయవద్దని.. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వద్దని బీఆర్ఎస్ అంటుందని రేవంత్ రెడ్డి అంటున్నారని హరీశ్‌రావు తెలిపారు. మాట్లాడటానికి సిగ్గుండాలని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వండి మహాప్రభో అని ముఖ్యమంత్రికి పలుసార్లు లెటర్లు రాసినం.. అసెంబ్లీలో మాట్లాడినం అని గుర్తుచేశారు. రుణమాఫీ వద్దని, ఫీజు రీయింబర్స్‌మెంట్ వద్దని.. ఆర్ఆర్ఆర్ వద్దని.. సాగునీటి ప్రాజెక్టులు వద్దని బీఆర్ఎస్ చెప్పిందని ముఖ్యమంత్రి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. చోర్ ఉల్టా.. కొత్వాల్‌కే డాంటే అన్నట్లుగా ముఖ్యమంత్రి తీరు ఉందని విమర్శించారు. ఇయ్యనిది నువ్వు.. ఎగ్గొట్టింది నువ్వు.. ఇయ్యి మహాప్రభో అని రోజు వెంటపడుతుంది మేము అని చెప్పారు. అసెంబ్లీ సాక్షిగా ఇన్ని అబద్ధాలు ఆడే ముఖ్యమంత్రిని తన జీవితంలో ఎప్పుడూ చూడలేదని అన్నారు. ముఖ్యమంత్రి చావు తెలివితేటలు ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. పదేండ్లలో బీఆర్ఎస్ చేసిన అప్పు రూ.4.17లక్షల కోట్లే అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి వారసత్వంగా 72 వేల కోట్ల అప్పు వచ్చిందని తాను అసెంబ్లీలో చెప్పానని తెలిపారు. అది 72వేల కోట్లు మాత్రమే కాదని అన్నారు. మీరు అధికారం తీసుకున్నప్పటికీ.. పాత కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పు అది ఆయన స్పష్టం చేశారు. పైగా 11 వేల కోట్లు కార్పొరేషన్లకు అప్పు ఉందని అన్నారు. అంటే 83వేల అప్పు ఉందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డిసెంబర్ 7 నుంచి మార్చి 31 వరకు చేసిన 15 వేల కోట్లు ఉందని అన్నారు. ఇదే లక్ష కోట్లు అవుతుందని పేర్కొన్నారు. ఇవేవీ అప్పుల చిట్టాలో కలపలేదని అన్నారు. పదేండ్ల తర్వాత మీరు అధికారంలోకి వచ్చేసరికి కూడా రూ.72వేల కోట్ల అప్పు ఉందని హరీశ్‌రావు తెలిపారు.

# అది ఓ యాక్సిడెంట్.. ఎవరి తప్పులేదు!

(మొదటి పేజీ తరువాయి..)

చేస్తున్నారని అన్నారు. కొన్నిసార్లు మిస్ కమ్యూనికేషన్ వల్ల కూడా ఇలా జరగొచ్చు కాబట్టి తాను ఎవరిని బ్లేమ్ చేయడం లేదని ఏ డిపార్ట్మెంట్ ని బ్లేమ్ చేయడం లేదని అన్నారు. అలాగే తాను ఏ పొలిటికల్ లీడర్ ని అలాగే గవర్నమెంట్ ని కూడా బ్లేమ్ చేయడం లేదని అన్నారు. నిజానికి గవర్నమెంట్ తమతో చాలా బాగుందని ఎందుకంటే మాకు థియేటర్లకు మంచి టికెట్ రేట్ పెంచుకునే అవకాశం కల్పించిన ప్రభుత్వంతో తమకు అంతా బానే ఉందని చెప్పుకొచ్చారు. నేను ఈ ప్రెస్ మీట్ పెట్టడానికి ముఖ్య కారణం నేను ఇలా బిహేవ్ చేశాను అంటూ ప్రచారం చేస్తున్నారు. నా మీద ఇలా తప్పుడు ఆరోపణలు పడేసరికి నాకు చాలా బాధ కలిగిస్తుంది. ఒకరకంగా ఇది వ్యక్తిత్వ హననం. నేను 20 ఏళ్ల నుంచి ఎప్పుడు ఇలాంటి వ్యవహారంలో లేను నన్ను 20 ఏళ్ల నుంచి చూస్తున్నారు కదా నేను ఎప్పుడైనా ఇలా చేస్తానా? ఇలా అంటానా ఇలా మాట్లాడగలనా కానీ అలా అన్నాను అని అన్నప్పుడు చాలా బాధ వేస్తుంది. జరిగిందంతా ఏది నిజం కాదు. నా గురించి తప్పుడు సమాచారం బయటకు వెళుతోంది.. అలాగే నా మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. అలాగే నా వ్యక్తిత్వ హననం చేసినప్పుడు చాలా బాధ కలుగుతుంది. ఈ సినిమా చేసి పెద్ద సక్సెస్ అయ్యి ఆ సక్సెస్ అంతా పక్కన పడేసి గత 15 రోజులుగా నేను ఇక్కడే కూర్చుని అన్ని ఫంక్షన్స్ అన్ని ప్రోగ్రాములు అన్ని సెలబ్రేషన్స్ అన్ని క్యాన్సిల్ చేసుకుని పబ్లిక్ ఫంక్షన్ పెట్టాలనుకున్నా అవి కూడా ఆపేసి ఒక్కడినే ఇక్కడ కూర్చుని ఇలాంటి టైం ఎలా ఉండేది నేను ఎలా ఉండాల్సిన టైం ఇలా అయిపోయింది ఏంటి అని ఇంట్లోనే కూర్చున్నాను. నేను ఎక్కడికి వెళ్లలేక పోతున్నాను, ఆఫీస్ కి వెళ్ళలేకపోతున్నాను నేను సొంతగా సినిమా తీశాను. మూడేళ్లు కష్టపడిన తీసిన సినిమాని కూడా థియేటర్ కి వెళ్లి చూడలేకపోతున్నాను. నేను నా సినిమా థియేటర్లో ఎలా ఉందో చూడలేదు.. నేను నేర్చుకునే అతిపెద్ద ఎడ్యుకేషన్ అదే.ఎందుకంటే రాబోయే సినిమాలో ఎలా ఉండాలి అనేది నేను వీటి ద్వారానే నేర్చుకోవాలి. నేను మీకు మంచి సినిమా ఇవ్వాలంటే కచ్చితంగా నేను థియేటర్ కి వెళ్లి నేర్చుకుంటా.. ఇలాంటి టైంలో కూడా నేను ఒక్కడినే 15 రోజులు కూర్చుని అయ్యేది అయింది. మన తప్పేమీ లేదు నేను ఉన్న చోట జరిగింది కానీ నా వల్ల జరగలేదు కానీ నేను అక్కడ ఉన్నాను కాబట్టి ఆ రోజు జరిగిందానికి క్షమాపణలు కోరుతున్నాను అని చెప్పుకొచ్చారు. ఒక సినిమా వ్యక్తిగా నా జీవిత ఆశయమే థియేటర్కు వచ్చిన వ్యక్తులను ఎంటర్టైన్ చేయాలి అని. థియేటర్ కి వచ్చిన మీ అందరిని నవ్వుతూ పంపించాలి అనేది నా కోరిక. మీ మనసులను గెలిచి పంపించాలి అనుకునే మనిషిని నేను. నాకు థియేటర్ ఏ దేవాలయం లాంటిది. అలాంటి దేవాలయంలో ఒక యాక్సిడెంట్ జరిగిందంటే నాకంటే బాధపడేవాడు ఎవరైనా ఉంటారా? నాకు నిజంగా బాధగా ఉంది. ఆ కుటుంబానికి నా సంతాపం తెలియజేస్తున్నాను.. బాబు ఆరోగ్య పరిస్థితి గురించి నేను గంట గంటకు వివరాలు తెలుసుకుంటున్నాను.

# అది రుణమాఫీ కాదు.. వడ్డీ మాఫీ

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 21:

రైతులకు సంకెళ్లు వేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మండిపడ్డారు. అసెంబ్లీలో రైతు బంధుపై చర్చ సందర్భంగా కౌలు రైతులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందిస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అద్దె ఇంట్లో ఉంటున్న వ్యక్తి యజమాని అయితే కౌలు రైతులకు రైతుబంధు ఎందుకు ఇవ్వాలి.. కౌలు రైతులకు రైతుబంధు ఇస్తామని నాడు మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు తమ ప్రేమను చాటుకుంటున్నారని ఆమె అన్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ రైతు బంధు ఇవ్వలేదని, పట్టా బంధు, పట్టా ఉన్నవారికే రైతుబంధు ఇచ్చారని, కౌలు రైతులకు, చిన్న, సన్నకారు రైతులకు పట్టా అందలేదని ఆమె అన్నారు.రుణమాఫీ గురించి మాట్లాడుతున్నారని, అయితే ఇది రుణమాఫీ కాదని, వడ్డీ మాఫీ మాత్రమేనని ఆమె స్పష్టం చేశారు. రుణమాఫీ పేరుతో ఆ రోజు పెట్టిన నిబంధనల వల్ల నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీలో కొందరికి అర్హత లేదన్న మాట వాస్తవమేనని ఆమె అన్నారు. బీఆర్ఎస్ హయాంలో రైతులకు అన్నీ చేశామని, ఇంకా రూ.30 వేల కోట్ల రుణమాఫీ ఎందుకు పెండింగ్ లో ఉందో కేటీఆర్ చెప్పాలన్నారు.






# రెండోవ రోజు నిరవధిక సమ్మెలో గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయులు

- అరులైన ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలి
- 48 గంటలు సమ్మెలోనే ఉన్న ఉపాధ్యాయులు
- మద్దతు తెలిపిన వివిధ ప్రజా సంఘాలు
- ర్యాలీ తీసిన కాంట్రాక్టు టీచర్స్



అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ డిసెంబర్ 21

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిం చాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయులు నిరవధిక సమ్మె 48 గంటలు గా కొనసాగించడం జరిగినది. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ కాంట్రాక్టు ఉపాధ్యాయ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు నాగర్ కర్నూలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజు నుంచి మొదలుపెట్టి 48 గంటలుగా నిరవధిక సమ్మె కార్యక్రమం చేపట్టడం జరిగినది. అదేవిధంగా కాంట్రాక్టు టీచర్లు అందరూ నాగర్ కర్నూల్ ప్రధాన రహదారి వెంబడి ర్యాలీగా వెళ్లి వారికున్న డిమాండ్లను పరిష్కరించాలని స్లోకన్స్ ఇచ్చుకుంటా అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలపడం జరిగినది. ఈ సందర్భంగా వారికున్న డిమాండ్లు అరులైన కాంట్రాక్టు ఉపాధ్యాయులందరికీ వారికి 61సంవత్సరాలు నిండే వరకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ తక్షణమే వారికి మినిమం టైం స్కేలు అమలు చేయాలని,దారులైన ఉపాధ్యా యులను క్రమబద్ధకరించాలి,ప్రతినెల 1వ తేదీన గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి, మహిళా కాంట్రాక్టు ఉపాధ్యాయులకు వేతనాలతో కూడిన 180 రోజుల ప్రసతి సెలవులు వర్తింపచేయాలి, అదేవిధంగా సిఆర్‌టిలకు పీఎఫ్ సౌకర్యం కల్పించాలి, అదేవిధంగా గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులకు మరియు డైలీవేజ్ వర్కర్లకు గిరిజన సంక్షేమ శాఖ అనే హెల్త్ కార్డు సౌకర్యాన్ని కల్పించాలని వారి యొక్క ప్రధాన డిమాండ్ గా ప్రభుత్వం ముందు ఉంచడం జరిగినది. మీ న్యాయపరమైన డిమాండ్లను సోమవారం వరకు పరిష్కరించని ఎడల ఇదే నీరవధిక సమ్మెను రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిస్తామని నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు సభావత్ రాజగోపాల్ తెలియజేయడం జరిగినది. నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో నిరవధిక సమ్మె చేపట్టడం జరిగినది ఈ సమ్మెకు వివిధ ప్రజా సంఘాలు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ మద్దతు తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి రాజు జవహర్లాల్ నరేష్ నాయక్ సైలపతి కృష్ణయ్య హరిపొద్దిన్ సుధీర్ ఆంజనేయులు రాజేష్ నాగజ్యోతి జానకి మహేష్ చాజు పాల్గొన్నారు.



## స్వరమాధురి కల్చరల్ యూనిట్ - ఖమ్మం వారి ఆధ్వర్యంలో జరిగే సినీ సంగీత విభావరిని విజయవంతం చేయండి

ఖమ్మం, నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్ 21

పద్మశ్రీ ఘంటసాల 102వ జయంతి సందర్భంగా స్వరమాధురి కల్చరల్ యూనిట్ - ఖమ్మం వారి ఆధ్వర్యంలో నేడు అనగా ఆదివారం సా యంత్రం 6 గం.కు భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగే సినీ సంగీత విభావరి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళా పరిషత్ అధ్యక్షులు డాక్టర్ నాగబత్తిని రవి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాని కార్యదర్శి మెంతుల శ్రీశైలం, డాక్టర్ నంబూరి కనకదుర్గ (ఎంఏబిఈడి), అడ్వకేట్ జిల్లా లక్ష్మీనారాయణ, నెలనెలా వెన్నెల శ్రీ సుబ్రహ్మణ్యం కుమార్ లను ఆహ్వానించడం జరిగిందని సంస్థ అధ్యక్షులు ఆదిరాజు పురు షోత్తమరావు శనివారం జరిగిన సమావేశంలో తెలిపారు. ఈ సినీ సంగీత విభావరిలో ప్రముఖ గాయకులు ఆదిరాజు పురుషోత్తం, రెల్లి పున్నయ్య, ఎస్వీ రమణ, ఆకుల గణపతి రాజు, సత్యానందం, ప్రకాష్, శ్రీమతి వంజా మాలతి, సుధారాణి, శ్రీదేవి ల చే చక్కని సుమ ధుర మైన ఘంటసాల సినీ గీతాలు ఆలపించబడతాయని తెలిపారు. కావున కళాభిమానులు, కళాపోషకులు, ఘంటసాల ఫాలోవర్స్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు




## భారత దేశ నిర్మాణంలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర కీలకం

కొత్తగూడెం, నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్ 21

స్వతంత్ర పోరాటం నుంచి పురుడు పోసుకున్న కమ్యూనిస్టు పార్టీ స్వతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని, స్వతంత్ర అనంతరం భారత దేశ నిర్మాణంలోనూ కీలక భూమిక పోషించిందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని దారా ఫంక్షన్ హాల్ నందు శనివారం జరిగిన కొత్తగూడెం టౌన్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాల స్థాయి కార్యవర్గ సభ్యుల సమావేశానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సిపిఐది వందేళ్ల సుదీర్ఘ పోరాట చరిత్ర అని, భారీ నీటి ప్రాజెక్టుల నిర్మాణం, బ్యాంకుల విలీనం, ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటులో సిపిఐ కీలక పాత్ర పోషించిందని, అదే క్రమంలో పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ఎండగడుతూ ప్రజల పక్షాన పోరాడుతోందని అన్నారు. శత వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో గ్రామ గ్రామాన ఉత్సావాలి జరిపేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 26న జిల్లా వ్యాపితంగా జెండా విష్కరణలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రతి గ్రామంలో బస్తీల్లో పెద్దఎత్తుల ఉత్సవాలు జరపాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో భారీ భహిరంగ సభలు నిర్వహించబోతున్నామని, జిల్లా స్థాయి బహిరంగ సభ జనవరిలో ఐదు లక్షల మందితి నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఈనెల 30న నల్గొండలో భారీ భహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముగింపు సభ 2025 డిసెంబర్ 25న ఖమ్మంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చంద్రగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్ రావు, సలిగంటి శ్రీనివాస్, మండల కార్యదర్శులు వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, కందుల భాస్కర్, రత్నకుమారి, ఫహీమ్, తదితరులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వర స్వామికి చందనముతో ప్రత్యక అలంకారణ

### చందనంతో అలంకరించుకొని భక్తులకు దర్శనం

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 21 :

కంటోన్మెంట్ ప్రాంతంలోని బోయినపల్లి న్యూ సిటీ కాలనీ లో ప్రసిద్ధి చెందిన వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస మహోత్సవాలు ఆలయ కమిటీ సభ్యుల అద్వర్యంలో వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రతి రోజు తెల్లవారు జామున 5 గంటలనుండి సేవ కాలం తిరుప్పావై ప్రవచనాలు తిరుమల పల్లెర్లమూడి సువర్ణచే గావించబడ్తున్నాయి. ప్రతి నిత్యం బోయినపల్లి, హస్మత్ పెట్, ఓల్డ్ బోయిన్ పల్లి, బాలానగర, బాలంరాయి, ఆర్ఆర్ నగర్ ప్రాంతాలనుండి తెల్లవారు జామునే భక్తులు పెద సంఖ్యలో వచ్చి ధనుర్మాస మహోత్సవాలలో పాల్గొని తిరుప్పావై వ్రతాన్ని ఆచరిస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారు. ఈ క్రమమంలో జరుగుతున్న ఉత్సవాలలో భాగంగా శనివారం ఆలయం మూలవిరాట్ వెంకటేశ్వర స్వామికి ఎంతో యిష్టమైన 10 కిలోల చందనంతో ప్రత్య కంగా అలంకరించి స్వామి వారి చుట్టూ మంచు కొండలు వున్నట్లుగా దూదితో ఆలయ అర్చకులు పవన్ స్వామి, దీపక్ స్వామి, శ్రీధర్ స్వామి ల బృందం అలంకరించిన విధానం భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నది. అమ్మవారికి, స్వామివారికి పలు రకాల అభిషేకాలు నిర్వహించారు ఈ క్రమము శనివారం కావడంతో భక్తులు పెద్ద సంక్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కాగా ఆలయంలో ప్రత్యక పూజలు అర్చనలు జరుగుతున్న సమయం లో జై శ్రీమాన్ నారాయణ జై జై శ్రీమాన్ నారాయణ అంటూ భక్తుల నామస్మరణలతో ఆలయం మారు మ్రోగిపోయింది. అంతరం గోదాదేవి అమ్మవారికి భక్తులు పూలు, పండ్లు, గాజులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నారాయణ, లక్ష్మణ్, యాదయ్య, జగన్నాథం, తదితరులు పాల్గున్నారు.

## ఇందిరా క్రాంతి పథకంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



అచ్చంపేట నియోజకవర్గ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ డిసెంబర్ 21

అచ్చంపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో మహిళా సమైక్య ఐకెపి ఏపీఎంలో సీసీలు మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మండల పార్టీ అధ్యక్షులతో ఇంద్ర కాంతి పథకం ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పకడ్బందీగా గ్రామాల్లో అమలు చేయాలని అదేవిధంగా స్వయం సహ కార సంఘాలు గ్రూపులను ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు ఐకెపి ద్వారా పకడ్బందీగా అమలు చేయాలని ఏపీఎం, సీసీలకు దిశానిర్దేశం చేయడం జరిగింది. ఐకెపి అధికారులు



ప్రజలకు అందుబాటులో ఉం టూ సంక్షేమ పథకాలు అమలు ఏ విధంగా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించడం జరిగినది.

## శ్రీనివాస రామానుజన్ గణిత సిద్ధాంతకర్త జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ డిసెంబర్ 21

అచ్చంపేట మండలం బొమ్మనపల్లి గ్రామంలోని మండల పరిషత్ ఉన్నంత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోతీరాం ఆధ్వర్యంలో గణిత సిద్ధాంతకర్త శ్రీనివాస రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పూలమాలయసే ఘన నివాళి అర్పించడం జరిగినది అదేవిధంగా పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడు రాత్లావత్ జ్యోతిలాల్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్ర గురించి తను రాసిన సిద్ధాంతాలు మూడు వేల తొమ్మిది వందల పైన సిద్ధాంతాలను రాశాడు శ్రీనివాస రామానుజన్ తన చిన్నతనంలోనే గణిత శాస్త్రంలో ఎంతో చురుకుగా ఉండేవాడని గణిత సిద్ధాంత సూత్రాలను అనేక గా తను సులువైన పద్ధతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రచించారని తెలియజేశారు. అదేవిధంగా గణిత శాస్త్రంలో మీ ఆలోచనలతో మీరు ప్రయత్నాలు చేస్తే చాలా సులువుగా ఉంటుందని అదేవిధంగా పై చదువులకు చాలా వరకు అవసరాలు వస్తాయని తెలియజేశారు. తదనంతరం గణిత ఉపాధ్యాయుడు జ్యోతిలాల్ కు పాఠశాల ప్రధానో పాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దిక్కు రాథోడ్ బాలమణి చిన్న తిరుపతయ్య చంద్రు గోపాల్ రేణుక విద్యార్థుల తల్లిదండ్రులు అంగన్వాడీ టీచర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## కూసుమంచిలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

పాలేరు, నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్ 21

పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వంచే నిర్వ హించబడుతున్న సెమీ క్రిస్మస్ వేడు కలలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహని ర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొం గులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లా వ్యక్తిగత సహాయకులు తుం బూరు దయాకర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని పాలేరు నియో జకవర్గం నాలుగు మం డలాల దైవజనులు మరియు క్రైస్తవ సోదరులు సోదరీమణులకు క్రిస్మస్ సందర్భంగా... క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం కేక్ కట్ చేయటం జరిగింది. అలాగే తెలంగాణ ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన విందులో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలేరు నియో జకవర్గ స్పెషల్ ఆఫీసర్ రమేష్ నాయక్ కూసుమంచి నేలకొండపల్లి ఖమ్మం రూరల్ తిరుమలయపాలెం మండలాల తాసిల్దార్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నేడు జిల్లాలో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పర్యటన

ఖమ్మం నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్ 21



ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి జిల్లాలో ఆదివారం పర్యటించనున్నారు. తొలుత జిల్లాలో వివిధ ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆ తర్వాత.. సాయంత్రం 4గంటల నుంచి నగరంలోని గట్టయ్య సెంటర్లో గల క్యాంపు కార్యా లయంలో అందుబాటులో ఉంటారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులను, ప్రజలను కలుసుకుంటారు. ఈ మేరకు శనివారం రాత్రి ఎంపీ క్యాంపు కార్యాలయం నుంచి ఓ ప్రకటన వెలువడింది.

## కల్లూరు మండలం నారాయణపురంలో పొంగులేటి రాఘవ రెడ్డి 7వ వర్ధంతి కార్యక్రమం

కల్లూరు నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్ 21

రాఘవ రెడ్డి ఘాట్ వద్ద నివాళులు అర్పించిన రాఘవ రెడ్డి తనయుడు , తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయన సోదరుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డినివాళులు అర్పించిన వారిలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, సత్తుపల్లి ఎంఎల్ఏ మట్టా రాగమయి, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా



విజయబాబు, కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ తదితరులు ఉన్నారు.



# ఇకపై టికెట్ల పెంపు.. బెనిఫిట్ షోలు బంద్..


◆ అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి ప్రకటన



ఇకపై సినిమా విడుదలకు ముందు ఎలాంటి బెనిఫిట్ షోలు ఉండవని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించారు. టికెట్ల రేటు పెంపునకు కూడా అనుమతి ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. శనివారం నాడు మంత్రి శాసన సభలో మాట్లాడుతూ.. ఇక మీదట హీరోలు కూడా థియేటర్లకు వెళ్లవద్దని సూచించారు. పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటలో మరణించిన రేవతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్థిక సాయం ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.25 లక్షలు అందించనున్నట్లు తెలిపారు. ప్రతీక్ ఫౌండేషన్ నుంచి ఈ డబ్బులు అందజేస్తామని పేర్కొన్నారు. తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రేవతి కుమారుడు శ్రీతేజ్ వైద్య ఖర్చులను మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. రేవతి కుటుంబానికి పరిహారం ఇస్తానని చెప్పి అల్లు అర్జున్ హామీ నిలబెట్టుకోలేదని విమర్శించారు.మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి కూడా సినిమాలకు ప్రత్యేక మినహాయింపులు ఉండవని అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. అల్లు అర్జున్ అంశంపై స్పందించిన రేవంత్ రెడ్డి.. " సినిమాలు తీసుకోండి.. వ్యాపారం చేసుకోండి.. ప్రభుత్వం నుంచి రాయితీలు పొందండి.. ప్రోత్సాహకాలు అందుకోండి.. షూటింగ్‌లకు ప్రత్యేక అనుమతులు తీసుకోండి.. కానీ ప్రజల ప్రాణాలు పోతుంటే మాత్రం ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. ప్రజల ప్రాణాలు పోయే ఘటనలు జరిగిన తర్వాత ప్రత్యేక మినహాయింపులు ఉండవు" అని స్పష్టం చేశారు.

# ఒక్కరోజు హీరో జైలుకెళ్లొస్తే సినిమా ఇండస్ట్రీ మొత్తం పరామర్శిస్తరా?





## సంధ్య థియేటర్ ఘటనపై అసెంబ్లీలో సీఎం

సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట, అల్లు అర్జున్ అరెస్ట్ వ్యవహారం సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై పోలీసుల విచారణ కొనసాగుతుందన్నారు. సంధ్య థియేటర్ సిబ్బంది ఈ నెల 2న చిక్కడపల్లి పీఎస్‌లో దరఖాస్తు చేశారని.. ఈ నెల 4న పుష్ప-2 విడుదలవుతుందని చెప్పారన్నారు. హీరో, హీరోయిన్, సినీ నిర్మాణ సిబ్బంది వస్తారని అందులో పేర్కొన్నారని.. బందోబస్తు కావాలని పోలీసులను థియేటర్ యాజమాన్యం కోరిందన్నారు. ఈ నెల 3న సంధ్య థియేటర్ రాసిన లేఖకు పోలీసులు రాతపూర్వక సమాధానం ఇచ్చారని, సంధ్య థియేటర్‌కి వెళ్లి రావడానికి ఒకే మార్గం ఉందని చెప్పారన్నారు. థియేటర్ చుట్టు పక్కల ఇతర థియేటర్లు, రెస్టారెంట్లు ఉన్నాయని.. థియేటర్ పరిసరాల పరిస్థితుల దృష్ట్యా సెలబ్రిటీలకు భద్రత ఇచ్చే పరిస్థితి లేదని పోలీసులు చెప్పినట్లుగా సీఎం పేర్కొన్నారు.వచ్చే జనాలను నియంత్రించడం సాధ్యం కాదని చెప్పారని.. సంధ్య థియేటర్ యాజమాన్యం ఇచ్చిన లేఖను పోలీసులు తిరస్కరించారన్నారు. ఈ నెల 2న థియేటర్ యాజమాన్యం లేఖ ఇస్తే 3న తిరస్కరించారని.. వాహనం రూఫ్‌టాఫ్ నుంచి చేతులు ఊపుతూ ర్యాలీ చేశారని.. హీరో, హీరోయిన్, ప్రొడ్యూసర్ థియేటర్‌కు రావొద్దని చెప్పామన్నారు. థియేటర్‌కు ఉన్నది ఒకేదారి.. వేలాది మందిని నియంత్రించలేమని చెప్పారని, పోలీసులు దరఖాస్తు తిరస్కరించినా రాత్రి 9.30 సమయంలో హీరో థియేటర్‌కు వచ్చారన్నారు. నేరుగా థియేటర్‌కు వచ్చి సినిమా చూసి వెళ్లిపోతే ఈ ఘటన జరిగేదో లేదో నాకు తెలియదని.. ఎక్స్‌రోడ్ చౌరస్తా ముందు నుంచే రూఫ్‌టాఫ్ ద్వారా రోడ్‌షో చేస్తూ థియేటర్‌కు వచ్చారన్నారు. ఆ సమయంలో చుట్టూ ఉన్న ఎడెనిమిది థియేటర్లలోని అభిమానులు ఇక్కడికే వచ్చారని.. హీరో కారు లోపలకు పంపించేందుకు గేట్లు తెరిచారన్నారు. హీరోను కలిసేందుకు వేలాది ఒకేసారి థియేటర్ వైపు వచ్చారని.. ఆ సమయంలో జరిగిన ఘటనలో రేవతి చనిపోయారని తెలిపారు.ఈ ఘటనలో తల్లి చనిపోయింది.. కుమారుడు చికిత్స పొందుతున్నాడని.. తోపులాటలో పిల్లాడికి బ్రెయిన్‌డెడ్ అయ్యిందని పేర్కొన్నారు. హీరో వద్దకు వెళ్లి చెప్పేందుకు ఏసీపీని కూడా థియేటర్ సిబ్బంది వెళ్లనివ్వలేదని.. థియేటర్ సిబ్బంది తీరుపై ఆగ్రహించి చివరకు హీరో వద్దకు వెళ్లారన్నారు. థియేటర్ నుంచి వెళ్లిపోవాలని హీరోను ఏసీపీ కోరారని సీఎం చెప్పారు. థియేటర్ బయట ఉన్న పరిస్థితి దృష్ట్యా డీసీపీ నేరుగా హీరో వద్దకు వెళ్లారని.. బయట ఒకరు చనిపోయారు.. మీరు వెళ్లిపోవాలని పోలీసులు చెప్పారన్నారు. మీరు వెళ్లకపోతే పీఎస్‌కు తీసుకెళ్లాల్సి ఉంటుందని హీరోకు చెప్పారని.. రాత్రి 12 గంటలకు థియేటర్ నుంచి బయటకు వచ్చారన్నారు. తల్లి చనిపోయింది.. బాలుడు చావుబతుకుల మధ్య ఉన్నారని అల్లు అర్జున్‌కు చెప్పారన్నారు.ఈ ఘటనలో కేసు నమోదు చేసి, కొంతమందిని అరెస్టు చేశారని చెప్పారు. ఘటన తర్వాత 11 రోజులు హీరో ఇంటికి వెళ్లారని.. కేసు నమోదు అయ్యిందని హీరోకు పోలీసులు చెప్పారన్నారు. ఘటనలో ఏ 11గా కేసు నమోదయ్యిందని చెప్పారని.. పోలీసుల పట్ల హీరో అల్లు అర్జున్ దురుసుగా ప్రవర్తించారని.. విచారణలో భాగంగా హీరోను పోలీసులు పీఎస్‌కు తీసుకెళ్లారన్నారు. హీరోను పీఎస్‌కు తీసుకెళ్తుంటే కొందరు నేతలు నన్ను తిడుతూ పోస్టులు పెట్టారన్నారు. రూ.30వేల ఉద్యోగం చేసుకునే వ్యక్తి రూ.12వేలతో సినిమా టికెట్లు కొని సినిమాకు వెళ్లారని.. కుమారుడు అల్లు అర్జున్ అభిమాని అని సినిమాకు తీసుకెళ్లాడన్నారు.సంధ్య థియేటర్ ఘటనలో హీరో అల్లు అర్జున్ బాధ్యతా రహితంగా వ్యవహరించారని సీఎం ఆరోపించారు. 11 రోజుల వరకు బాధిత కుటుంబం వద్దకు హీరో, నిర్మాత వెళ్లలేదని.. బాధిత కుటుంబాన్ని హీరో, నిర్మాత పరామర్శించలేదన్నారు. ఒక్క రోజు హీరో జైలుకు వెళ్లి వస్తేనే.. సినిమావారంతా ఇంటికి పరామర్శలకు క్యూ కట్టారని.. అల్లు అర్జున్‌కు ఏమైనా కన్ను పోయిందా..? కాళ్లు పోయాయా? చేతులు పోయినవా..? కిడ్నీలు కరాబైనయా? ఎందుకు వెళ్లారు? అక్కడ ఒక తల్లి చనిపోయింది.. కొడుకు బ్రెయిన్‌డెడ్‌తో ఆసుపత్రిలో ఉన్నడు.. ఒక్కరైనా పరామర్శకు వెళ్లివచ్చారా? ఆయన టాలీవుడ్ ప్రముఖులపై మండిపడ్డారు.



# నేను సోలోగా వచ్చి నాలుగు ఏండ్లు అవుతుంది : రామ్ చరణ్


గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్(%ఖుఎ జష్ట్రుతీఖుఅ ుఎవు%) దిగ్గజ దర్శకుడు శంకర్(%వాష్టుఅఖుతీ%) కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు(%ణఆశ్రీ ఖుఎబ%) నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. రామ్ చరణ్ %-% శంకర్ %-% దిల్ రాజు కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నేడు అమెరికాలోని టెక్సాస్‌లో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఫస్ట్ టైం ఒక ఇండియన్ సినిమాను అందులో ఒక తెలుగు సినిమాను ఇండియాలో కాకుండా వేరే దేశంలో నిర్వహిస్తున్నారు.అయితే ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో భాగంగా.. ఇప్పటికే నటుడు రామ్ చరణ్‌తో పాటు నిర్మాత దిల్ రాజు, దర్శకుడు శంకర్‌లు డల్లస్‌లో ల్యాండ్ అయ్యారు. రామ్ చరణ్ అమెరికాకు చేరుకోగానే మెగా అభిమానులు నుంచి ఆయనకు ఘన స్వాగతం లభించింది. అయితే ప్రీ రిలీజ్ వేడుకకు ముందు ప్రెస్ మీట్ నిర్వహించగా.. ఇందులో రామ్ చరణ్ మాట్లాడుతూ.. తన సినిమా సోలోగా వచ్చి నాలుగు ఏండ్లు అవుతుందని తెలిపాడు."నేను సోలోగా వచ్చి నాలుగు ఏండ్లు అవుతుంది. చివరిగా నా బ్రదర్ తారక్‌తో కలిసి ఆర్‌ఆర్‌ఆర్ సినిమా చేశాను. ఇప్పుడు వస్తున్న గేమ్ ఛేంజర్ సినిమా కోసం చాలా కష్టపడ్డాం. ఈ సినిమాతో మిమ్మల్ని అస్సలు నిరాశపరచము. అది మనందరికీ అద్భుతమైన సంక్రాంతి అవుతుందంటూ" రామ్ చరణ్ చెప్పుకొచ్చాడు.



# నేను చాలా రఫ్ : ఐశ్వర్య శర్మ

మా నాన్న స్టేజ్ ఆర్టిస్ట్. ఆ ప్రభావం నాపై తెలియకుండానే పడింది. అందుకే కెరీర్ పరంగా వేరే ఆప్షనేం పెట్టుకోలేదు. సెకండ్ ఇంటర్ అవ్వగానే జమ్ము నుంచి ముంబై వచ్చి యాక్టింగ్ కోర్స్‌లో చేరిపోయాను. కోర్స్ అవ్వగానే ఆడిషన్స్ ఇవ్వడం మొదలుపెట్టా. కొన్ని యాడ్స్‌లో నటించా. హీరోయిన్‌గా 'డ్రింకర్ సాయి' నా తొలి సినిమా' అని తెలిపింది ఐశ్వర్యశర్మ. 'డ్రింకర్ సాయి' సినిమా ద్వారా ఆమె కథానాయికగా పరిచయం అవుతున్నది. ధర్మ హీరోగా కిరణ్ తిరుమలశెట్టి దర్శకత్వంలో బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లో విలేకరులతో ముచ్చటించింది ఐశ్వర్యశర్మ . 'ఇది అద్భుతమైన ప్రేమకథ. ఇందులో నా పాత్ర పేరు బాగీ. మెడికల్ స్టూడెంట్‌ని. చాలా బలమైన పాత్ర. చూడ్డానికి ఇన్నోసెంట్‌గా కనిపిస్తా. కానీ రఫ్ అండ్ టఫ్‌గా ఉంటా. రెగ్యులర్ హీరోయిన్లకు భిన్నమైన పాత్ర అనమాట. ఛాలెంజ్‌గా తీసుకొని చేశా.' అని తెలిపింది ఐశ్వర్య శర్మ. డ్రింకర్ సాయిగా ధర్మ చాలా బాగా నటించారని, సాంకేతికంగా అన్ని విధాలుగా సినిమా బావుంటుందని, అర్జున్‌రెడ్డికీ డ్రింకర్‌సాయికీ పోలిక లేదని, అర్జున్ క్లాసీ డ్రింకర్ అయితే.. సాయి మ్యాసీ డ్రింకర్ అని చెప్పింది ఐశ్వర్యశర్మ.

# న్యాయ పోరాటంలో అనుమప పరమేశ్వర్



మలయాళ అగ్ర నటుడు సురేశ్‌గోపి, అనుపమ పరమేశ్వరన్ ముఖ్య పాత్రల్లో రూపొందిన చిత్రం 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'(జె.ఎస్.కె). యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రానికి ప్రవీణ్ నారాయణన్ దర్శకుడు. జె.ఫణీంద్రకుమార్ నిర్మాత. ఉత్కంఠకు గురిచేసే కోర్ట్ డ్రామాగా ఈ సినిమా రూపొందిందని, జానకి అనే స్త్రీ తనకు జరిగిన అన్యాయాన్ని కోర్టు ద్వారా ఎలా ఎదుర్కొన్నది అనేదే ఈ సినిమా ప్రధాన ఇతివృత్తమని, కేసు వాదించే లాయర్‌గా సురేశ్‌గోపీ నటించారని, ఫిబ్రవరిలో సినిమాను విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. బైజు సందోష్, మాధవ్ సురేశ్‌గోపి, దివ్య పిళ్లయి, అస్కర్ అలీ తదితరులు ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: రెనదివ్, సంగీతం: గిరీష్ నారాయణన్, జిబ్రాన్, నిర్మాణం: కాస్మోస్ ఎంటైర్టైన్మెంట్స్.